# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ| శనివారం, 25 - మే - 2024 |సంపుటి : 16 |సంచిక : 313 |పేజీలు 07 |వెల : 6/-




# ఉత్సవాలకు ఓకే

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఈసీ అనుమతి..

**ఘనంగా నిర్వహిద్దాం: సీఎస్ శాంతి కుమారి**

**జూన్ 2న పరేడ్ గ్రౌండ్‌లో వేడుక.. సోనియాకు సన్మానం**

**రేపు లేదా ఎల్లుండి ఢిల్లీ వెళ్లి ఆహ్వానించనున్న సీఎం రేవంత్**

**రాష్ట్ర గేయం, తెలంగాణ తల్లి విగ్రహం, చిహ్నం ఆవిష్కరణ**

**రాహుల్, ప్రియాంకకూ ఆహ్వానం!**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ వేడుకల నిర్వహణకు అనుమతి కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాసిన లేఖపై ఈసీ సానుకూలంగా స్పందించి.. శుక్రవారం ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జూన్ 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో దశాబ్ది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రేవంత్ సర్కారు కసరత్తు ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం సచివాలయంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏర్పాట్లు ఘనంగా చేయాలని ఆదేశించారు. కాగా.. యూపీఏ చైర్ పర్సన్ హెూదాలో అన్ని వర్గాలనూ ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సోనియాగాంధీకి ప్రభుత్వ పరంగా ఉత్సవ వేదికపై సన్మానం జరగనుంది. అలాగే, తెలంగాణ రాష్ట్ర గేయం 'జయజయహే తెలంగాణ'ను ఇదే వేదిక ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి జాతికి అంకితం చేయనున్నారు. అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని, రాష్ట్ర చిహ్నాన్ని ఆవిష్కరించాలన్న ప్రతిపాదనా పరిశీలనలో ఉంది. ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసినవారి కుటుంబాలకు సన్మానం, అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇచ్చే అంశాలపైనా పరిశీలన జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక మహిళా సంఘాలను ఆహ్వానించి వారి సమక్షంలో ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

### రాహుల్, ప్రియాంకకూ ఆహ్వానం!

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన సోనియాగాంధీకి ఈ వేడుకల్లో ఘన సన్మానం చేయాలని తీర్మానించిన రాష్ట్ర మంత్రిమండలి.. ఈ మేరకు ఆమెకు ఇప్పటికే ప్రతిపాదన పంపింది. అలాగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాలుపంచుకోవాల్సిందిగా ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలనూ ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ వేడుకల నిర్వహణకు ఈసీ అనుమతించిన నేపథ్యంలో శనివారం లేదా ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి సోనియాగాంధీని కలిసి ఆహ్వానించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఆయనతోపాటు అందుబాటులో ఉన్న మంత్రులూ వెళ్లే అవకాశం ఉన్నట్టు సమాచారం. అయితే ప్రభుత్వపరంగా నిర్వహించే కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో సహా ఆ పార్టీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. కానీ, సోనియా రాజ్యసభ సభ్యురాలు కాబట్టి ప్రభుత్వపరంగా నిర్వహించే కార్యక్రమానికి ఆహ్వానించడంపై ఎలాంటి సమస్యా ఉండదన్న ధీమాను కాంగ్రెస్ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి

కవి అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ 'గీతాన్ని రాష్ట్ర గేయంగా ప్రభుత్వం స్వీకరించిన సంగతి తెలిసిందే. ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి స్వరకల్పనలో ఈ గేయాన్ని తీర్చిదిద్దడం ఒక కొలిక్కి వచ్చింది. ఈ గేయాన్ని అధికారిక కార్యక్రమాల్లో వాడేందుకు నాలుగు చరణాలతో, 90 సెకన్ల నిడివితో

మిగతా 7లో..



# పట్ట భద్రుల ప్రచారం ఇక బంద్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఈ నెల 27న జరగబోయే ఎంఎల్‌సి ఉపఎన్నికకు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గంలో ఓటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక క్యాజువల్ సెలవు ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన అధికారి వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూ పాలపల్లి, జనగామ, ములుగు, సిద్ధిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎంఎల్‌సి ఎన్నికలకు ప్రైవేట్ ఉద్యోగులకు సెలవు ఇవ్వాలని చట్టంలో లేదని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు సిఇఒ సూచించారు. ప్రైవేట్ కంపెనీలు, వ్యాపార సంస్థలు తమ సిబ్బంది ఓటు వేసేందుకు వీలుగా షిఫ్టుల సర్దుబాటు లేదా ఆలస్యంగా వచ్చేందుకు లేదా మధ్యలో వెళ్లి ఓటు వేసి వచ్చేందుకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కోరారు. ఎంఎల్‌సి ఉపఎన్నిక ప్రచారానికి శనివారం తెరపడనున్నది. ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రచారం ముగియనున్నది. ఎన్నికల పోలింగ్ జరిగే మూడు జిల్లాల్లో వైన్స్ షాపులు, బార్లను 48 గంటల పాటు బంద్ చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఉప ఎన్నిక నేపథ్యంలో శనివారం (మే 25) సాయంత్రం 4 గంటల నుంచి 27న సాయంత్రం 4 గంటల వరకు వైన్ షాపులు, బార్లు బంద్ కానున్నాయి.

## ఎంఎల్‌సి ఉప ఎన్నికకు సర్వసిద్ధం

వరంగల్ -ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉపఎన్నిక పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. ఈనెల 27న మూడు ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఎంఎల్‌సి ఉపఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి బరిలో మొత్తం 58 అభ్యర్థులు ఉండగా, ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. జూన్ 5న ఓట్ల లెక్కింపు జరగనుంది. అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు.

# ఫైనల్లో హైదరాబాద్



**క్వాలిఫయర్ 2లో సన్‌రైజర్స్ ఘన విజయం**

**రాజస్థాన్ రాయల్స్‌కు తప్పని భంగపాటు**

**అభిషేక్, షాబాజ్ స్పిన్ మాయజాలం**

7లో..

# ప్రజల పక్షాన పనిచేసే వాడే జర్నలిస్టు

2లో..




# నేడే ఆరోదశ పోలింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ఆరవ విడత పోలింగ్ శనివారం (నేడు 25వ తేదీ) జరుగుతుంది. ఈ దశలో 11 కోట్ల మందికి పైగా అర్హులైన ఓటర్లు 58 పార్లమెంటరీ నియోజకవర్గాలలో విజేతలను ఖరారు చేసేందుకు ఓటింగ్‌కు దిగుతారు. పట్టణ ప్రాంత ఓటర్లు కనబరుస్తున్న ఓటింగ్ నిరాసక్తత పట్ల ఎన్నికల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నిర్లిప్తతను వీడి ఓటర్లు పెద్ద ఎత్తున ఓటింగ్ ప్రక్రియకు తరలిరావాలని శుక్రవారం వెలువరించిన ప్రకటనలో తెలిపారు. హర్యానాలో 10 , ఢిల్లీలోని మొత్తం ఏడు , ఉత్తరప్రదేశ్‌లోని 14, బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో ఎనిమిది చొప్పున, జార[illegible]ండ్‌లో 4, జమ్మూ కశ్మీర్‌లో ఒక్కస్థానానికి ఈ విడతలో పోలింగ్ జరుగుతుంది. శనివారం నాటి పోలింగ్ వివరాలను ఎన్నికల సంఘం అధికారిక ప్రకటనలో వెల్లడించింది. లోక్‌సభ స్థానాలతో పాటు ఇప్పుడు ఒడిశాలో 42




అసెంబ్లీ స్థానాలకు ఓటింగ్ జరుగుతుంది. ఈసారి ఎన్నికల బరిలో కొందరు ప్రముఖ నేతల రాజకీయ భవితవ్యం ఖరారు కానుంది. ఇందులో హర్యానాలోని కర్నాల్ నుంచి బిజెపి అభ్యర్థిగా ఖట్టర్, రోహతక్ నుంచి దీపేందర్ హుడా, యుపిలోని సుల్తాన్‌పూర్ నుంచి మేనక గాంధీ, అనంత్‌నాగ్ రాజౌరి నుంచి పిడిపి అధినేత్రి, మాజీ సిఎం మెహబూబా ముఫ్తీ వంటి వారు ఉన్నారు. ఇక అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలై పెద్ద ఎత్తున ప్రచారం సాగించిన దేశ రాజధాని ఢిల్లీలోని మొత్తం ఏడు ఎంపి స్థానాలకు హెూరాహెూరీ పోటీ ఉంది. గెలుపు ఎవరిది? అనేది ఓటర్లు తేల్చనున్నారు. ఢిల్లీ, గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి నగర ప్రాంతాలు కూడా ఈసారి పోలింగ్ విడతలో ఉన్నందున అక్కడి ఓటర్లు ఇళ్లు వీడి తమ ఓటు హక్కు బాధ్యతను నిర్వర్తించాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం తమ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. 2019 లోక్‌సభ ఎన్నికలలో 6వ విడత పోలింగ్‌లో దాదాపుగా 65

మిగతా 7లో..

TIMES OF VARTHA (25-05-24)_times of varha main (13-2).qxd 5/25/2024 6:27 AM Page 2



# ప్రజల పక్షాన పనిచేసే వాడే జర్నలిస్టు

**నాలుగో పిల్లర్ మీడియా లేకపోతే ప్రజాస్వామ్యం అనే సౌధం కూలిపోతుంది**

**జర్నలిస్టులను గౌరవించాల్సింది ప్రజలే.. అధికారులు, నేతలు కాదు**

**ప్రధాన పత్రికలు పార్టీలకు మద్దతు తెలిపే యాజమాన్యాల చేతుల్లో ఉండడం వల్లనే ప్రజా సమస్యలు బయటకు రావడం లేదు**

**వృత్తి ప్రమాణాలు కాపాడుకునేందుకు జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి**

**ప్రశ్నించే బలమైన గొంతుగా జర్నలిజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉంది**

**ప్రజాస్వామ్యం మీడియా సదస్సులో తెలంగాణ మీడియా అకాడమి చైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



సమాజంలో నాలుగవ స్తంభమైన మీడియా లేని పక్షంలో ప్రజాస్వామ్యం అనే సౌధం కూలిపోతుందని,ప్రజా ప్రయోజనాలు కాపాడేందుకు మీడియాకు స్వేచ్ఛ కల్పించారని మీడియాను బంధించకూడదని ఆనాడు రాజ్యాంగంలో మీడియాను చేర్చలేదని తెలంగాణా మీడియా అకాడెమీ చైర్మన్, టీయూ డబ్ల్యూ జే ఐ జే యూ జాతీయ అధ్యక్షులు కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాలుగో పిల్లర్ మీడియా లేకపోతే ప్రజా స్వామ్యం అనే సౌధం కూలిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు.ప్రజల భావ వ్యక్తీకరణలో భాగమే పత్రిక స్వేచ్ఛ అని ఆయన చెప్పారు. టీయూ డబ్ల్యూ జే ఐ జే యూ రాష్ట్ర 3వ మహాసభల సందర్భంలో ప్రజాస్వామ్యంలో మీడియా అనే అంశం పై సదస్సును నిజామాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ సదస్సుకు తెలంగాణా మీడియా అకాడెమీ చైర్మన్,టీయూడబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విరాహత్ అలీ,ప్రజా కవి,రచయిత నందిని సిధారెడ్డి,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.ప్రజా సమస్యలపై తన దైన శైలిలో స్పందిస్తూ ప్రజల పక్షాన నిలబడేవాడే జర్నలిస్ట్ అని అన్నారు.ప్రజాస్వామ్య మనుగడలో జర్నలిస్టులది కీలకపాత్ర ఉందని, వార్తకు తటస్థం లేదని, తటస్థముంటే అది ప్యాకేజీ వార్తనే అవుతుందని అన్నారు. జర్నలిస్టులను గౌరవించాల్సింది అధికారులు, నేతలు కాదు ప్రజలే నని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున పని చేస్తున్న మీడియాకు కూడా పారదర్శకత అవసరమేనని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి అని అనుకునే వారందరూ ఐదవ పిల్లర్ గా ఏర్పడి కలిసి పనుచేయాలన్నారు. వృత్తి ప్రమాణాలు కాపాడుకోవడానికి జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల జర్నలిస్టుల్లో పోరాట శీలత తగ్గడం వల్ల జర్నలిజానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. పత్రికా స్వేచ్ఛలో భారత్ ప్రపంచంలో 159వ స్థానంలో ఉందని, సమాజంలో జర్నలిస్టులకు గౌరవం తగ్గిందనేది సత్యమని, సమాచార హక్కు, ప్రజలకున్న ఈ రోజు ఆ హక్కును పాలకులు పట్టించుకునే పరిస్థితి లేదని, సత్యాన్ని రాసిన జర్నలిస్టు షోయబుల్లా ఖాన్ హత్యకు గురయ్యాడని గుర్తుచేశారు.ప్రధాన పత్రికలు పార్టీ లకు మద్దతు తెలిపే యాజమాన్యాల చేతుల్లో ఉండడం వల్ల ప్రజాసమస్యలు బయటకు రాని పరిస్థితి నెలకొందని అందుకే సోషల్ మీడియా ఈ రోజు సక్సెస్ ఫుల్ గా ముందుకు సాగుతుందని అన్నారు. ప్రశ్నించే బలమైన గొంతు అయిన జర్నలిజాన్ని కాపాడుకోవాల్సిన అవసరము మనందరిపైనే ఉందన్నారు. సమాచారం చేరవేయడంలో ఉండాల్సిన పారదర్శకత ఇప్పుడు లేదని జర్నలిస్టులు హంసల పాత్ర వహించి పాలను నీరును వేరు చేసినట్లు నిష్పక్షపాతంగా నిజాలను, అబద్దాలనే సమాచారం ప్రజలకు చేరవేయాలన్నారు. బాధ్యతతో పనిచేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే కాకుండా విలువల కోసం ధీరోదాత్తతతో పోరాడాలని సూచించారు. జర్నలిస్టుల వృత్తినైపుణ్యం, నైతిక విలువలు పెంపొందించేందుకు సంఘం పనిచేస్తుందని, రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్నామన్నారు. ఆంక్షలు లేకుండా ప్రజాస్వామ్యం ఫరీడవిల్లలంటే ప్రజలు, ప్రభుత్వాలు, మీడియా కూడా మారాలన్నారు. అనంతరం పలువురు ప్రజాస్వామ్యం, మీడియా అనే అంశం పై వివరించారు. ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూ జే ఐ జే యూ జిల్లా అధ్యక్షుడు సంజీవ్, సెక్రటరీ ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజీ, జాతీయ, రాష్ట్ర నాయకుడు బొబ్బిలి నర్సయ్య, గంగదాస్, పాకాల నర్సింలు, కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని ఆయా మండలాల జర్నలిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమలగిరి ప్రసాద్ ఆశయాలు కొనసాగిస్తాం



**సిపిఐ జిల్లా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కామ్రేడ్ నల్లమల గిరి ప్రసాద్ ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వై. ఓమయ్య అన్నారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ నల్లమల్ల గిరి ప్రసాద్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వై. ఓమయ్య మాట్లాడుతూ నల్లమల్ల గిరి ప్రసాద్ 1931 ఏప్రిల్ 6న ఖమ్మం జిల్లాలో జన్మించి ఉన్నత చదువులు చదివి ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షతులై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం నవాబు భూస్వాములు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి నిజాం నవాబు సైన్యం జరిపిన కాల్పుల్లో తుపాకి తూటాలకు ఎదురొట్టిన నాయకుడని ఆయనను ఆ ప్రాంత గిరిజనులు నాటు వైద్యం చేసి బతికించుకున్నారని అన్నారు. గిరి ప్రసాద్ గిరిజనుల సమస్యలపై నిరంతరం పోరాడిన మహా నాయకుడని, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ సహాయ కార్యదర్శిగా ఖమ్మం శాసనసభ్యులుగా రాజ్యసభ సభ్యులుగా వివిధ హోదాలను నిరంతరం ప్రజల కోసం పనిచేసిన నాయకుడని, సోషలిజం ద్వారా మాత్రమే ప్రజలకు సమానత్వం దొరుకుతుందని నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు పనిచేసిన నాయకుడని కొనియాడారు. సిపిఐ శ్రేణులమంతా ఆయన అడుగుజాడల్లో నడవడమే ఆయన అర్పించే ఘనమైన నివాళి అని ఓమయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పి. నర్సింగరావు, రఘురాం నాయక్, కండ్లకోయ గంగాధర్, సఖి సురేష్, ఇమ్రాన్ అలీ, భానుచందర్, అంజలి, ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్విరాన్మెంటల్ అధికారిని కలిసిన వినియోగదారుల సంఘం ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా లోని కమర్ పల్లి, భీంగల్, మోర్తాడ్, ఎర్గట్ల మండలాల్లో కొన్ని మైనింగ్ సంస్థలు సరియైన పర్యావరణ అనుమతులు లేకుండానే మైనింగ్ నిర్వహిస్తున్నాయని గతంలో కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ హెచ్చరించిన క్రమంలో ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో వినియోగదారుల ప్రతినిధులు,దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లె పాడు దామోదర్,వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎన్విరాన్మెంటల్ అధికారికి వినతిపత్రం అందజేశారు.స్థానిక వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్,ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, సంయుక్త కార్యదర్శి మహదేవ్ శ్రీనివాస్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. లక్ష్మణ్ ప్రసాద్ ను కలిశారు.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ముందుగానే పర్యావరణ అనుమతులు తీసుకున్న తర్వాతనే,మైనింగ్ లైసెన్సులు జారీ చేసే విధానం అమలు చేయాలని,విని యోగదారుల సంఘాల ప్రతిని ధులు, మైనింగ్ సంస్థలతో కలిసి ప్రతీ మూడు నెలల కొకసారి "పర్యావరణ పరిరక్షణ సమావేశాలు" తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని విని యోగదారుల ప్రతినిధులు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ను కోరారు. ఇటీవల బట్టాపూర్ లో అనుమతి లేని అతి పెద్ద అవినీతి మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ, పర్యావరణ శాఖల సమన్వయంతో నిజామాబాద్ జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లె పాడు దామోదర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సమాచార హక్కు చట్టం 2005 పరిధిలో వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి మైనింగ్ రికార్డు లను పరిశీలించారు.

## ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు నిజామాబాద్ అర్బన్ మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన పుట్టినరోజు వేడు కలను హైదరాబాదులోని గాంధీభవన్ లో ఘనంగా నిర్వ హించారు. మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా నిజామాబాద్ నుంచి మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం దంపతులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను భారీ గజమాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు ఆకుల శ్రీశైలం పాల్గొన్నారు.

## పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు మహేష్ కుమార్ గౌడ్

**రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్**

**ఘనంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పార్టీ కోసం, ప్రజల కోసం అలుపెరుగకుండా నిరంతరం శ్రమించిన నాయకుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అని పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్ లో పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ పీసీసీ కార్యదర్శి రాంభూపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ గ్రామ స్థాయి నుంచి ఎంతో కష్టపడి పనిచేసి రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులుగా, ఎమ్మెల్సీ గా ఎదిగారని, నిరంతరం శ్రమించే వ్యక్తి మహేష్ కుమార్ అని ఆయన ప్రశంసించారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో వుంటూ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నారని, ఆయన చేసిన సేవలు పని వల్లనే ఆయన ఈ రోజు ఈ స్థాయికి ఎదగారని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని, ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షిస్తూ నిండు నూరేళ్ళు మహేష్ కుమార్ గౌడ్ క్షేమంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డిల్లి భక్తవత్సలం, రామర్తి గోపి, విక్కీ యాదవ్, విపుల్ గౌడ్, వేణు రాజ్, జావేద్ అక్రమ్, సంతోష్, ఈసా, బొబ్బిలి రామకృష్ణ, ఉష, కేశ మహేష్, విజయలక్ష్మి, ఐజాజ్, ప్రమోద్, ధర్మ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, బంటు బలరాం, రాండుగు బాలకిషన్, పుపాల రవి, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుడు తెలంగాణ బలిదేవత సోనియమ్మ ఇప్పుడు తెలంగాణ తల్లి ఎలా అయింది..?

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




అప్పట్లో తెలంగాణ బలిదేవత సోనియమ్మ అని చెప్పిన రేవంత్ నేడు తెలంగాణ తల్లి ఎలా అయ్యిందని, వందల మందిని బలి తీసుకున్న బలి దేవతను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవనికి ఎలా ఆహ్వానిస్తున్నారో రేవంత్ సమాధానం చెప్పాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆనాడు తెలంగాణ కోసం ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తుంటే ఆ కన్న తల్లితండ్రుల కడుపుకోత చూడలేక దివంగత కేంద్ర మంత్రి మనం తెలంగాణ చిన్నమ్మగా పిలుచుకునే సుష్మస్వరాజ్ పార్లమెంట్ లో గొంతెత్తి తెలంగాణ బిడ్డలు పడుతున్న గోసను పార్లమెంట్ లో వినిపించి ఇంకొకరు కూడ తెలంగాణ కోసం బలి కావొద్దని, ప్రతేక తెలంగాణ రాష్ట్రానికి బిజెపి పూర్తి మద్దతు పలకడం జరిగిందన్నారు. అప్పుడు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఉద్యమన్ని అణచివేయాలని చూశారని ఆంధ్ర నాయకులకు అమ్ముడుపోయి తెలంగాణ బిడ్డల ప్రాణాలు పోతుంటే పదవే ముఖ్యం అని గోడమీద పిల్లిలా వ్యవహరించిన ఘనత కాంగ్రెస్ నాయకులదే అన్నారు. తెలంగాణ సాధించడంలో, తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ నాయకులు చేసింది శున్యం అన్నారు. తెలంగాణ పేరు చెప్పి కెసిఆర్ 10 ఏళ్ళు దోచుకుంటే ఇప్పుడు మన రేటేంతన్న ఆరు గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి తెలంగాణను ఇంకా అప్పుల కుప్పచేసి ఉన్న ప్రభుత్వ ఆస్తులను అమ్మే పనిలో ఉన్నాడని, తెలంగాణ సొమ్మంతా ఢిల్లీకి దొచిపెడుతున్నాడని మండిపడ్డారు. అదే విధంగా నగరంలో ఉన్న సమస్యలు నిరూపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పాత కలెక్టర్ గ్రౌండ్ లో స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం, నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు, తదితర అంశాల పైన కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు పిర్యాదు చేశామన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం వాటిని పరిష్కరించడానికి సహకరిస్తానని అన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, బీజేపీ కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, సుంకరి నారాయణ, మాస్టర్ శంకర్, ముత్యాలు, ఎర్రం సుధీర్, బీజేపీ నాయకులు గడ్డం రాజు, ఇల్లందుల ప్రభాకర్, ఇప్పకయల కిషోర్, మధు, పంచరెడ్డి శ్రీధర్, బద్దం కిషన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన 2024 పాలిసెట్ పరీక్ష

**5586 మంది విద్యార్థులకు గాను 4961 మంది హాజరు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 2024 పాలీసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఇన్చార్జి ప్రిన్సిపల్ పాలిసెట్ సమన్వయకర్త ఏఎన్ పనిరాజ్ పర్యవేక్షణలో ఈ పరీక్ష జరిగింది. ఈ పరీక్ష కోసం జిల్లా కేంద్రంలో 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే మొత్తం 5586 మంది విద్యార్థులకు గాను 4961 మంది విద్యార్థులు హాజరుకాగా 88.81 శాతం విద్యార్థుల హాజరు నమోదయింది. ఇందులో బాలుర విభాగంలో 2559 మంది హాజరు కాగా బాలికల విభాగంలో 2402 మంది విద్యార్థుల హాజరయ్యారు. పాలిసెట్ పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతం చేసేందుకు సహా సమన్వయకర్త బిర్రు వంశీకృష్ణ, ప్రత్యేక పర్యవేక్షణ అధికారి ఏ. గంగాధర్ రావు పర్యవేక్షించారు. పాలీసెట్ 2024 పరీక్ష విజయవంతానికి సహకరించిన వివిధ శాఖల లోని రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ, విద్యుత్ శాఖ, మున్సిపల్ కార్పొరేషన్, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టిసి సంస్థలకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించాలి

**యూనిఫాంల తయారీకి సంబంధించిన ప్రగతి నివేదికలను రోజువారీగా అందించాలి : కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను సకాలంలో అందించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించగా, డిచ్పల్లి లోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్నీ కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ కేంద్రంలో కొనసాగుతున్న యూనిఫామ్ ల తయారీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని జతల యూనిఫామ్ లను సిద్ధం చేశారు, ఇంకా ఎన్ని జతలు కుట్టాల్సి ఉంది, క్లాత్ మెటీరియల్ అందుబాటులో ఉందా, ప్రతిరోజూ సగటున ఎన్ని యూనిఫామ్ లను తయారు చేస్తున్నారు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునః ప్రారంభం కావడానికి ముందే యూనిఫామ్ లు ఆయా బడులకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులందరికీ స్కూల్ యూనిఫామ్ లు అందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో యూనిఫామ్‌లు కుట్టేలా పర్యవేక్షణ జరపాలని, నిర్దిష్ట గడువులోగా తయారీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. యూనిఫామ్ ల తయారీకి సంబంధించిన ప్రగతి నివేదికలను తనకు రోజువారీగా అందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, డీఈఓ దుర్గాప్రసాద్, ఏపీడీ రవీందర్, ఎపిఎం రజిత తదితరులు ఉన్నారు.




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
25-05-2024




# హైదరాబాద్ తర్వాత నిజామాబాద్‌లో ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక ఓపీ సేవలు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**

**రెండవ అంతస్తులోని రూమ్ నెంబర్ 254లో అందుబాటులో సేవలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత నిజామాబాద్ లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ట్రాన్స్‌జెండర్లకు ఓపి సేవలు అందుబాటులో వచ్చాయని, జిల్లాలోని ప్రతి ఒక్క ట్రాన్స్ జెండర్ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని రెండవ అంతస్తులో గల 254 రూంలో ట్రాన్స్ జెండర్లకు ఓపి సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన సందర్భంగా ఆ ప్రారంభోత్సవానికి జిల్లా జడ్జ్ సునీత కుంచాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు నిత్యం ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడి తమ ఆరోగ్య సమస్యలు ఏ డాక్టర్ కు, ఏ ఆసుపత్రిలో చూపించుకోవాలో తెలియక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి కోసం చక్కని పరిష్కారం చూపే విధంగా ఈ ఓపి సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపర్ఇండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ రెడ్డి సంవత్సరం పాటు ఈ క్లినిక్ కోసం ఎంతో కష్టపడి పని చేశారని, వారి కష్టానికి ఈరోజు ఫలితం దక్కిందన్నారు.



**ఇకనుంచి ట్రాన్స్ జెండర్ లతోపాటు వారి కుటుంబ సభ్యులకు ఓ పి సేవలు డా.ప్రతిమ రాజ్**

అనంతరం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నామని, ఇకనుంచి ట్రాన్స్ జెండర్లకు, వారి కుటుంబ సభ్యులకు కూడా ప్రత్యేకమైన ఓపి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ట్రాన్స్ జెండర్ ల కోసం ప్రత్యేక గ్రూపు క్రియేట్ చేశామన్నారు. అందులో నుంచి ఒక ట్రాన్స్ జెండర్ ని నియమించి రోగుల ఇబ్బందులను తెలుసుకొని తొందరగా స్పందించేలా ఏర్పటు చేసినట్లు తెలిపారు. ఈ నియమించిన వ్యక్తి ఎప్పుడు అందుబాటులో ఉండేలా చేశారు. ఈ ఓపి సేవలు జాన్ హాప్కిన్స్ విశ్వవిద్యాలయం, అమెరిక, వై.జి.ఆర్ సంరక్షణ, డిఎస్ఎల్ఎ సమన్వయంతో నిర్వహించబడుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ట్రాన్స్ జెండర్లు అందరూ సద్వినియోగ చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కోటేశ్వరరావు, ట్రైనీ ఐపీఎస్ శేషాద్రి రెడ్డి, స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ స్టాఫ్, ట్రాంజెండర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతీ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగుల చేతుల మీదుగా ఆయన కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఉంటూ విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహేష్ కుమార్ గౌడ్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయనకు ఉన్న అంకితభావాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉన్నత పదవుల హోదాలను కల్పించిందన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం దంపతులు దివ్యాంగ విద్యార్థులకు కేకు, పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ గౌడ్, రాంభూపాల్, విపుల్ గౌడ్, రాజేంద్రప్రసాద్, దేవేందర్ రెడ్డి, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, పార్టీ నాయకులు, స్నేహ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన నేరన్యాయ చట్టాలపై పోలీసు సిబ్బంది అవగాహన పెంచుకోవాలి

**అదనపు డి.సి.పి (అడ్మిన్) బి. కోటేశ్వరరావు వెల్లడి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నూతన నేర న్యాయ చట్టాలపై పోలీసు సిబ్బంది అవగాహన మెరుగుపరుచుకోవాలని అదనపు డీసీపీ అడ్మిన్ బీ. కోటేశ్వరరావు సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్లో యందు నూతన నేర - న్యాయ చట్టాల పై పోలీస్ సిబ్బందికి అదనపు డి.సి.పి ( అడ్మిన్ ) బి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1వ తేదీ నుంచి భారత ప్రభుత్వ నూతన నేర న్యాయ చట్టాలు 2023 అమలులోకి రానున్న తరుణంలో పలుకేసుల దర్యాప్తు, విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద సిబ్బందికి అవగాహన కల్పించేందుకు భారతీయ న్యాయ సన్నిహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం లకు సంబంధించిన పలు చట్టాల న్యాయ శాస్త్ర గ్రంధాలలో గల ప్రతీ అంశాల గురించి క్షణ్ణంగా తెలియజేశారు. ఈ అవగాహణ కార్యక్రమం పూర్తిగా పవర్ పాయింటు ప్రజంటేషన్ ద్వారా జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి ఎస్. శ్రీనివాస్ రావు, సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ రాజు, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ కోర్టు కానిస్టేబుల్స్, ఐ.టి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామపంచాయతీ పరిధిలో గల కొచ్చెర మైసమ్మ ఆలయం సమీపంలో బీర్కూర్ మండలం తిమ్మా నగర్ గ్రామానికి చెందిన కురిపాటి శేఖర్ (45) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై లావణ్య తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్ అని ,అప్పుల బాధలు, ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో డాక్టర్ నడిపిస్తూ జీవనం సాగిస్తున్నారు. దీంతో గురువారం తిమ్మాపూర్ గ్రామానికి విచ్చేసిన ఆయన రాత్రి కొచ్చేర మైసమ్మ ఆలయ సమీపంలోకి వెళ్లి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై వివరించారు. విషయం తెలిసిన వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించామని ఆమె పేర్కొన్నారు. మృతుడి భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడికి భార్య ,కుమార్తె, కుమారుడు ,ఉన్నారని ఆమె తెలిపారు.

# శ్రీ కనక దుర్గా దేవి ఆలయ ప్రాంగణంలో సామూహిక లలిత సహస్రనామ పారాయణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ కనక దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం అమ్మసాముల ఆధ్వర్యంలో సామూహిక లలిత సహస్రనామ పారాయణాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మి అష్టకం, అష్టోత్తరం, లలిత సహస్రనామ పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం తో పాటు అమ్మవారి ఆధ్యాత్మిక స్తోత్రాలు పటించారు. అనంతరం ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి, ఆరతులు ఇచ్చి, మొ క్కులు తీర్చుకున్నారు. ప్రతి శుక్రవారం సాయంత్రం నిర్వహించే ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వాములు, భక్తులు, కాలనీవాసులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు...

**అన్ని వర్గాలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీయే**

**కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి బొకే అందజేసి మహేష్ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని పేదల పెన్నిధి అయిన మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ లో కీలక పదవి లో ఉండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో కి తీసుకువచ్చిన ముఖ్యుల్లో మహేష్ కుమార్ గౌడ్ ఒకటే అని చెప్పక తప్పదు అన్నారు. పేదల పక్షాన నిలిచి ఉండే పార్టీ కాంగ్రెస్ అయితే దేశంలో దారిద్య నిర్మూలనకు కృషి చేసిన రాజకీయ పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే మహేష్ కుమార్ గౌడ్ నిండు నూరేళ్లు కలకాలం వర్ధిల్లాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అబ్దుల్ బాకీ, ప్రభాకర్ రెడ్డి నగర్ అధ్యక్షులు ,సంజీవరావు కాంగ్రెస్ నాయకులు ,రేష్మ బి బ్లాక్ అధ్యక్షురాలు, పొన్నం రజిత కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్, అరవింద ,నితీష్ కుమార్ గౌడ్ ,అక్బర్ భాయ్, అల్లావుద్దీన్ ,టిల్లు, మధు మొయిస్ , డా. విజయ భవాని, మధు, కలాం, దుర్గా ప్రసాద్, మహేష్, నిశ్చల్, శ్రీకాంత్, సుదర్శన్, నమ్రత,నజీర్..

# ఇంటర్మీడియేట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం ఫస్ట్ ఇయర్, మధ్యాహ్నం సెకండ్ ఇయర్ విద్యార్థుల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 3,662 మందికి గాను 307 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3,335 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాధికారి టి. రవికుమార్ తెలిపారు. ఉదయం మొత్తం 32 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని ఆయన తెలియజేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రజియుద్ధిన్ అస్లాం, దేవరామ్ తో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లు మొత్తం 28 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి నాలుగు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మొత్తం 91.6 శాతం మంది విద్యార్థులు ఉదయం హాజరయ్యారు. ఇక మధ్యాహ్నం సెకండ్ ఇయర్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 1,498 మందికి గాను 1,396 మంది హాజరు కాగా 102 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం మొత్తం 35 పరీక్ష కేంద్రాలను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్, సిటింగ్ స్క్వాడ్ లు 29 పరీక్ష కేంద్రం తనిఖి చేయగా, జిల్లా ఇంటర్ విద్యా అధికారి 6 పరీక్ష కేంద్రాలు తనిఖీ చేశారు. మధ్యాహ్నం మొత్తం 93.2 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొదటి రోజు తెలుగు, హిందీ, ఉర్దూ, అరబిక్ తో పాటు ఒకేషనల్ లో జనరల్ ఫౌండేషన్ కోర్స్ సబ్జెక్టుల పరీక్షలు జరిగాయి.

# హనుమాన్ వ్యాయామశాల ప్రాంగణంలో హరే కృష్ణ సత్సంగ్ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని హనుమాన్ వ్యాయామశాల ప్రాంగణంలో శుక్రవారం ఇస్కాన్ కామారెడ్డి వారి ఆధ్వర్యంలో హరే కృష్ణ సత్సంగ్ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. రాత్రి 7 గంటల నుండి తొమ్మిది గంటల వరకు రెండు గంటలపాటు భజన, కీర్తనలు, హరే కృష్ణ మంత్ర జపం, ఆధ్యాత్మిక ప్రసంగం, భగవద్గీత ప్రాముఖ్యత వివరణ తోపాటు, ప్రసాద వితరణ, లాంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ కామారెడ్డి గురు బోధకులతో పాటు బాన్సువాడ హరే కృష్ణ సత్సంగ్ ప్రతినిధులు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే నూతన నాయకత్వ లక్ష్యం కావాలి

**ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కార్మికుల సంక్షేమమే నూతన కార్యవర్గ నాయకత్వానికి ఒక లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు పిలుపునిచ్చారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మర్చంట్ అసోసియేషన్ హాల్ లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన హమాలీ యూనియన్ నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు ముఖ్యఅతిథిగా, మార్కెట్ యార్డ్ ఉన్నత శ్రేణి కార్యదర్శి వెంకటేశం హాజరై నూతనంగా ఎన్నికైన నాయకత్వం చేత ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యం ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి కార్మికులు కంకణ బద్ధులై పనిచేయాలని అన్నారు. సంవత్సరానికి 10 నెలలు నడిచే వ్యవసాయ మార్కెట్ రెండు నెలలు కూడా నడవకపోవడం శోచనీయమని, రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేయాలని రైతుకు భరోసా కనిపిస్తూ మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకురావడం ద్వారా గిట్టుబాటు ధర రావటంతో పాటు రైతు పండించిన ధాన్యానికి గ్యారెంటీ ఉంటుందనే భరోసాను కల్పించాలన్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని అది కార్మికులు, అధికారులు, రైతుల సంక్షేమం కోసం ఉపయోగ పడుతుందన్నారు. ఏఐటీయూసీగా నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తామని కార్మికుల లైసెన్సుల పునరుద్ధరణ, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తింపు, శ్రమకు తగ్గ ప్రతిఫలం పిఎఫ్ ఈఎస్ఐ గ్రాడ్యుటి చట్టాల అమలు తోపాటు గత ప్రభుత్వ హామీలో భాగంగా కార్మికుల పిల్లల చదువులకు సహకారం అందించడం కోసం ఐక్యమత్యంతో కార్మికులు పనిచేయాలని కోరారు. మార్కెట్ యార్డ్ కార్యదర్శి వెంకటేశం మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని, మార్కెట్ యార్డుకు చెడ్డ పేరు రాకుండా మీరంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కమల్ కిషోర్ ఇనాని, కార్యదర్శి మల్లేష్, ప్రముఖ న్యాయవాది మంథని రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఎర్రం సుధీర్ కుమార్, శ్రీధర్, హమాలీ యూనియన్ నూతన అధ్యక్షుడు ఎం. పరుశురాం, కార్యదర్శి శ్రీహరి, ఉపాధ్యక్షుడు ఎన్. సుధాకర్, కోశాధికారి టి. నరేష్, నాయకులు కిషన్ గౌడ్, వెంకట్, దడువాయి గుమస్తా సంఘం, చాట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు నూతనంగా ఎన్నికైన నాయకులకు ఘనంగా సత్కరించి అభినందించారు.

# నడక దారి వంతెనను వాడుకలోకి తీసుకురావాలని డిసికి వినతి

**దాదాపు సంవత్సరం కావస్తున్న బ్రిడ్జి వాడకలోకి రాక ప్రజలు**

**కాలనీ వాసులు ఇబ్బందులు : బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి





వంతెనను (బ్రిడ్జ్ ను) వాడుకులకు తీసుకురావాలని మనవి చేస్తూ మాధవరం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకుల వీరస్వామి కూకట్పల్లి మున్సిపల్ ఆఫీస్ లో జోనల్ కమిషనర్ ను, డిప్యూటీ కమిషనర్ ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు, వారితోపాటు మేడ్చల్ జిల్లా బీసీ సంఘం, బిసి జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ పాల్గొన్నారు, ఈ వినతి పత్రంలో ఈ విధంగా వారు తెలియజేయడం జరిగింది శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ 122 డివిజన్ వడ్డేపల్లి ఎన్క్లావ్ ముందు ఉన్న నాల పై వంతెనను (బ్రిడ్జ్ ను) వేసి దాదాపు సంవత్సరం కావస్తున్న ప్రజలకు వాడకలోకి రాలేదని స్థానిక ప్రజలు మాధవరం కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు, ఈ వంతెనను వాడుక లోకి తీసుకువస్తే కొద్దిగా ట్రాఫిక్ సమస్య కూడా తీరుతుంది అని, రోజు ఉదయం, సాయంత్రం స్కూల్, కాలేజీ, ఆఫీసులకు ఈ దారిగుండా వెళ్లే వారికి కాస్త ఊరట కలుగుతుందని, ఒక నెల రోజులో స్కూలు, కాలేజీలు మళ్ళీ యధావిధిగా తెరుచుకుంటాయి, ఇదే నాలా పైన ఉన్న పాత బ్రిడ్జి పక్కన తరచూ వానాకాలంలో వరద నీళ్ల తో రోడ్డు నిండి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారుతుంది, ఈ కొత్త బ్రిడ్జ్ ను వాడుకలోకి తీసుకొస్తే బాగుంటుంద అని, ఈ వచ్చే వానాకాలంనీ కూడా దృష్టిలో పెట్టుకొని, వంతెనను వాడుక లోకి తీసుకువస్తే స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, మాధవరం కాలనీ వాసులు, చుట్టుపక్కల ప్రాంతాల వారు కోరుతున్నారని ఈ వినతి పత్రంలో తెలియజేయడం జరిగింది...

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
25-05-2024


## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్, మహమ్మద్ నగర్, మండలంలోని గునుకల్, కొమ్మలంచ, తుంకిపల్లి, బురుగుల్, గ్రామ లలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ సందర్శించారు. వరి ధాన్యాన్ని తొందరగా కొనుగోలు చేసి రైస్ మిల్లకు పంపాలని సిబ్బందిని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తేవాలని ,వెంట వెంటనే పరిష్కరిస్తూ వరి ధాన్యం కొనుగోలు పనులు వేగవంతం చేసి, రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట వరి ధాన్యం కొనుగోలు కేంద్రం అధికారులు, రైతులు, తదితరులు, ఉన్నారు.

## జూన్12వరకు పనులు పూర్తి చేయాలి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అమ్మ ఆదర్శ పాఠశాలల కింద కొనసాగుతున్న మౌలిక వసతుల కల్పన పనులు జూన్ 12వరకు పూర్తి చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట్,ఎమ్మెస్సిఫారం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ప్రభుత్వ మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని ఇందులో భాగంగా మండలంలో 24 పాఠశాలలు ఎంపికయ్యాయన్నారు. వాటిలో వచ్చేనెల 12లోగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ థాహెర్ బిన్ హందాన్,జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షుడు పులిశ్రీనివాస్, నాయకులు బిళ్ళరాంమోహన్, ఈరంటీలింగం, రాధకిషన్ గౌడ్, కిషోర్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్షన్ రాణి.. షాపులు పెట్టిస్తానంటూ లక్షల్లో వసూలు

**20 వేలు ఇస్తే షాప్ పెట్టిస్తా..**
**అని నమ్మ బలికి లక్షలు దండుకున్న కిలాడీ..**
**చిరు వ్యాపారులపై దౌర్జన్యం చేస్తున్న మహిళపై చర్యలు తీసుకోండి...**
**జీహెచ్ఎంసి అధికారులకు స్ట్రీట్ ఫుడ్ వ్యాపారుల విజ్ఞప్తి...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి






నిరుపేద కుటుంబాలు వారి జీవితాన్ని పోషించడం కోసం రకరకాల కష్టాలుపడుతారు. అలాంటి రోజుల్లోనే నిరుపేదలను సైతం వదలకుండా వారి దగ్గర నుండి షాపులు పెట్టిస్తా...! బండి పెట్టిస్తా....! అంటూ ప్రతి చిరువ్యాపారి దగ్గర 20 వేల రూపాయలు వసూలు చేసి వందల మంది వద్ద లక్షల కొద్ది దండుకున్న సంఘనట చోటుచేసుకుంది. కూకట్ పల్లి రంగదాముని చెరువు ( ఐడిఎల్ )గత పది సంవత్సరాలుగా చిరు వ్యాపారస్తులు స్ట్రీట్ ఫుడ్ దుకాణాలు పెట్టి వ్యాపారాలను సాగిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం రంగదాముని చెరువు ( ఐడిఎల్ ) సుందరీకరణలో భాగంగా జిహెచ్ఎంసి అధికారులు చెరువు పై ఉన్న దుకాణాలను తొలగించారు. స్థానిక ఎమ్మెల్యే జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి వాటికీ ప్రత్యామ్నాయంగా చిరు వ్యాపారం చేసుకోవడానికి స్థలాన్ని కేటాయించాలని అధికారులను కోరడంతో జిహెచ్ఎంసి అధికారులు మూలకత్వ చెరువు సమీపంలో స్థలంలో షాపులు పెట్టుకోవడానికి అనుమతించారు. కానీ ఆల్విన్ కాలనీలో నివాసముంటున్న గొట్టిపాటి గీత అనే చిరు వ్యాపారస్తురాలు కార్తీక్ అనే వ్యక్తితో కలిసి ఐడిఎల్ ట్యాంక్ వద్ద తమకు షాపులు పెట్టిస్తానని మాయ మాటలు చెప్పి ప్రతి షాపు దగ్గర 20 వేల రూపాయలు వసూలు చేసింది. దాదాపు వందమందికి పైగా బాధితుల దగ్గరినుండి లక్షల కొద్దిగా వసూలు చేసినట్టు సమాచారం. తిరిగి తమ డబ్బులు తమకి ఇవ్వమని బాధితులు అడుగుతుంటే వారిపై గొడవకి దిగి నోటికొచ్చిన బూతు మాటలతో మాట్లాడుతూ రాత్రి సమయాలలో వాళ్ళ షాప్ ల వద్ద నానా హంగామా సృష్టిస్తుంది. నన్ను ఎవరు ఏమి చేయలేరు ఎవరు ఎదురు మాట్లాడినా ఎవరు డబ్బులు అడిగినా వాళ్ళ షాపులను తీపిస్తానని భయపెడుతుంది అంటున్నారు. గొట్టిపాటి గీత లాంటి వ్యక్తులపైన జిహెచ్ఎంసి అధికారులు పోలీసులు చర్యలు తీసుకుని బాధితులకు సంబంధించిన డబ్బులను ఇప్పించి వారి పైన చర్యలు తీసుకోవాల్సిందిగా చిరు వ్యాపారస్తులు కోరుతున్నారు..

## వెంచర్లు 10 శాతం లేఅవుట్ల అక్రమాలు

**అధికారులపై చర్యకు బాన్సువాడ మున్సిపాలిటీ కౌన్సిలర్ల డిమాండ్**
**జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

గత కొన్ని ఏళ్లుగా మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు, కుమ్మక్కై బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని వెంచర్లు ఏర్పాటు చేసుకోవడానికి అధికారులు అక్రమాలకు తావు కల్పించడమే కాకుండా, వెంచర్లు ఏర్పాటు చేసుకున్న వారి నుంచి పది శాతం భూమిని మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకోవాల్సి ఉండగా, 2020 నుంచి ఇప్పటివరకు ఎన్ని వెంచర్లు వేశారు. ఎక్కడెక్కడ 10 శాతం భూమి ఉంది. తమకు అధికారులు చూపటం లేదని బాన్సువాడ మున్సిపాలిటీ చైర్మన్ జంగం గంగాధర్ తోపాటు కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా శుక్రవారం ఫిర్యాదు చేశారు. వెంచర్లు 10 శాతం భూమిని మున్సిపాలిటీ కేటాయించిన విషయాలు ఎక్కడ ఉన్నాయో అధికారులు తమ దృష్టికి తీసుకురాకుండా వాటిని అమ్ముకున్నట్లు వారు ఫిర్యాదులు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వెంచర్ల ఏర్పాటు అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినప్పటికీ చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారు. ఆనాటి పాలకులు, అధికారుల బలంతో వీటిపై విచారణ జరపకుండా ప్రస్తుతం మేల్కొని వెంచర్ల 10 శాతం భూముల వివరాలు పై విచారణ జరిపి, వీటిపై అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ మున్సిపల్ పాలకవర్గం డిమాండ్ చేస్తుంది. బాన్సువాడ మున్సిపాలిటీలో వెంచర్ల అనుమతిలో టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు మున్సిపాలిటీ కమిషనర్లు ,సిబ్బంది, పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు బాన్సువాడ మున్సిపాలిటీ పాలకవర్గం ఆరోపించింది. ఈ విషయంలో రాష్ట్ర ఉన్నతాధికారులు సమగ్రంగా విచారణ జరిపితే అసలైన విషయాలు వెలుగు చూసే అవకాశాలు ఉన్నాయని పాలకవర్గం ఫిర్యాదును పేర్కొంది.

## ప్రశాంతంగా ముగిసిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సులతో పాటు, వ్యవసాయ డిప్లొమా, వెటరినరీ డిప్లొమా కోర్సు లలో ప్రవేశం కొరకు ఈరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1-30 గంటల వరకు నిర్వహించిన పాలీసెట్- 24 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు మహబూబాబాద్ పట్టణంలో (6) పరీక్షా సెంటర్ లలో బాలురు 887, బాలికలు 722 మొత్తం 1609 మంది విద్యార్థులకు గాను బాలురు 784, బాలికలు 645 మొత్తం 1429 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పర్య వేక్షణలో సాంకేతిక విద్యాశాఖ జిల్లా కో ఆర్డినేటర్ డి. శోభారాణి , ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ డి. రాజు, ప్రత్యేక పరిశీలకులుగా ఎం. చంద్ర ప్రకాష్ ( సాంకేతిక విద్యా శాఖ ), ఎం. శ్రీ రాములు (విద్యా శాఖ ) , యు. నర్సయ్య ( రెవిన్యూ శాఖ ), యాకుబ్ రెడ్డి ( పోలీస్ శాఖ ) పాల్గొన్నారు.

## ప్రేమేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించండి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఈనెల 27న జరగనున్న వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎన్నికలలో బిజెపి అభ్యర్థి అయిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఈరోజు చిన్న గూడూర్ మండలంలోనీ గ్రామాల్లో పట్టభద్రుల ఓటర్ల దగ్గరికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎం ఎల్ సి ఇన్చార్జ్ కొండాపురం జగన్ మాట్లాడుతూ ఈ పట్టభద్రుల ఉప ఎన్నిక బి ఆర్ ఎస్ కాంగ్రెస్ నాయకులకు చెంపపెట్టు లాంటి తీర్పును పట్టబదులు ఇవ్వాలని దేశంలో నరేంద్ర మోదీ అభివృద్ధిని చూసి చదువుకున్న మేధావులు విద్యావంతులు బిజెపి అభ్యర్థి అయిన గుజ్జులా ప్రేమేందర్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీ కానుకగా ఇవ్వాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూగులోతు లక్ష్మణ్ నాయక్ , నియోజకవర్గం వర్గ కన్వీనర్ బల్బురి వెంకటరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఘన గాని వేణు బానోత్ కోటి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శీలం అశోక్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధసిరి మధు, మండల ఉపాధ్యక్షులు కుప్పల శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు డిఎస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఆశ్రేయ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో నూతన వస్త్రాల పంపిణీ

**అమ్మ ప్రేమకు సాక్షిగా వృద్ధులకు నూతన వస్త్రాలు బహుకరించిన డా. కుసుమ భోగరాజు...**
**ప్రముఖ వితరణ వాది సిల్వెల్ కార్పోరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు సౌజన్యంతో నిర్వహణ**
**కేకేఆర్ఎం ట్రస్ట్ ఆదర్శ ఫౌండేషన్ సంస్థల అధినేతకు ధన్యవాదాలు తెలిపిన సంస్థ నిర్వాహకురాలు బి.సుశీల రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




అభినవ దాన కర్ణుడు ఎన్నో స్వచ్ఛంద సంస్థలకు, సాంస్కృతిక సంస్థలకు నిర్మాశ్రయులైన వారికి ప్రతినిత్యం అలుపెరుగని సహాయం చేస్తూ నగరంలో ప్రముఖ వితరణ వాదిగా ఖ్యాతి గడించిన సీల్ వెల్ కార్పొరేషన్ అధినేత బండారు సుబ్బారావు సౌజన్యంతో, ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ కుసుమ భోగరాజు ఆధ్వర్యంలో మియాపూర్ మయూరి నగర్ ఆశ్రేయ వృద్ధాశ్రమంలో వృద్ధ మహిళలకు నూతన వస్త్రాలు బహుకరించారు. కేకేఆర్ఎం ట్రస్ట్, ఆదర్శ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కుసుమ భోగరాజు మాతృమూర్తి కుసుమ కమల రత్నం 8వ వర్ధంతి పురస్కరించుకుని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డా. కుసుమ భోగరాజు ప్రతి ఏటా వారి మాతృమూర్తి కుసుమ కమల రత్నం జయంతి వర్ధంతులకు వృద్ధాశ్రమాలలో ఇటువంటి చారిటీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. దాదాపు కూకట్పల్లి మియాపూర్ చందానగర్ పరిసరాల్లోని వృద్ధాశ్రమాలు అనాథాశ్రమాలలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజంలోని ఆర్థిక సంపన్నులైన వితరణవాదులను ఇటువంటి కార్యక్రమాలు పాల్గొనే విధంగా చేయడం ద్వారా మరింత మందిని సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా చేస్తుంటారని ప్రతీతి. ఆశ్రేయ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు బి సుశీల రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని డా . కుసుమ భోగరాజు మిత్రులు సీనియర్ వైద్యులు డాక్టర్ సీఎం రావు ఆశ్రమంలోని వృద్ధ మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు సూచించారు. ఆశ్రమంలో సుమారు 100కు పైగా ఉన్న వృద్ధ మహిళలు, మెంటల్లీ ఛాలెంజెడ్ విమెన్ కొరకు నూతన వస్త్రాలను బహుకరించారు. సిహెచ్ శ్రీదేవి, సౌమ్యశ్రీ, శ్రీకర్, సంస్థ కోఆర్డినేటర్ ఎం లక్ష్మి , యువ నాయకుడు దారిపల్లి అనిల్ , ఆశ్రయ ఓల్డ్ ఏజ్ హోమ్ సెక్రెటరీ షాహిన్ ఆఫ్ రోజ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## వికసించిన మే పుష్పం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ప్రతీ ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పం వికసించింది. పట్టణంలోని యాపల్ పాత పోలీస్ స్టేషన్ ఏరియాలోని దండవేణి ఐలయ్య నివాసంలో మే పుష్పం వికసించింది. కాల్ మీ వాసులు ప్రజలు దీనిని చూసేందుకు ఆసక్తి కనబరిచారు. ఏడాదిలో ఒక్కసారే వికసించే ఈ మే పుష్పం అందరినీ ఆకట్టుకుంటుంది. మే నెల రాగానే ఈ పుష్పం కోసం అనేక మంది ప్రకృతిని ఆస్వాధించే వారు ఆసక్తిగా ఎదురు చూస్తారు. కేవలం మే మాసంలోనే వికసించే ఈ పుష్పం వారం రోజులు వరకు మాత్రమే ఉంటుందని ప్రకృతి ప్రేమికులు తెలిపారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
25-05-2024
5

# ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించాలి

### జిల్లా వైద్యఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్‌జిల్లా ప్రతినిధి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది తో కలిసి ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించేలా అవగాహన కలిగించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం లోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గ్రామాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మురుగు గుంతలను పూడ్చివేయాలని, నీరు ఎక్కువగా నిల్వవున్న కుంటలలో ఆయిల్ బాల్స్ కానీ, కిరసనాయిల్ గాని, వేయాలని కొబ్బరిబొండాలు, పాడై పోయిన టైర్లు, మొదలగువాటిని ఇంటి చుట్టూ ప్రక్కల వుంచకుండా చూడాలని అన్నారు. జ్వరం తో బాధపడుతున్న వారికి రక్తపూతలు తీయాలనీ రానున్న వర్షాకాలము లో అంటూ వ్యాధులు ప్రబలకుండా చూసుకోవడాని ముందస్తు ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ముందు గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి కేంద్రం పరిధి లో సి సెక్షన్ కాన్పులు ఎక్కువగా అవుతున్నట్లు గుర్తించి సి సెక్షన్ కాన్పులను తగ్గించుటకై వైద్య ఆరోగ్య సిబ్బంది తల్లుల సమావేశంలో గర్భిణీ స్త్రీలకు మరియు వారి బంధువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. రానున్న వర్షాకాల ము సీజన్‌లో సిబ్బంది అందుబాటులో వుండాలని ప్రతి గర్భిణి స్త్రీ ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కొరకు ప్రోత్సహించాలన్నారు. మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సుధీర్ కుమార్, జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పుప్రసాద్, ఎంపిహెచ్‌ఈఓ తోట శ్రీనివాస్,స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు నాణ్యమైన రక్షణ పరికరాలు అందజేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు నాణ్యమైన రక్షణ పరికరాలు, పనిముట్లు అందజేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి, కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికులకు నాణ్యమైన చేతి గ్లౌజులు, బూట్లు ఇవ్వాలన్నారు. పాలచెట్టు ఎంవిటిసి నుండి గని వరకు సిమెంట్ రోడ్డు మంజూరు చేయించి, పనులు సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ 27న సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించగా, ఎన్నికల్లో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ విజయం సాధించిందని, కానీ ఇప్పటివరకు యాజమాన్యం గుర్తింపు పత్రాన్ని యూనియన్ ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పటికైనా త్వరగా గుర్తింపు పత్రాన్ని అందజేయాలని, లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేంలాల్, షిఫ్ట్ ఇంచార్జ్ గోవిందుల రమేష్, కమిటీ సభ్యులు ఎస్ కొండయ్య, గుమ్మడి సంపత్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ బానోత్ నాగేశ్వరరావు, నాయకులు భూక్యా రాజేందర్, రాజ్ కుమార్, హేమచంద్, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం నియామకం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణ ప్రెస్ క్లబ్ నూతన పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్, కోశాధికారి బూర్ల రాజ్ కుమార్ లు తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రెస్ క్లబ్ లో క్లబ్ పూర్తిస్థాయి కమిటీని నియమించి, సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా వాసాల లింగయ్య, కొక్కుల సారంగపాణి, జాడి ముకుందం, గౌరవ అధ్యక్షులుగా తేళ్ల విజయ్ కుమార్, మాదాసు కుమారస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా తులసీ శ్రీనివాస్, కుర్రె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఉప్పులేటి నరేష్, సకినాలు శంకర్, సయ్యద్ వజీర్, పల్లె సమ్మయ్య, సంయుక్త కార్యదర్శులుగా కున్సోత్ సంపత్, కుమ్మరి రమేష్, ప్రచార కార్యదర్శులుగా ఎండి హుస్సేన్, మర్రి దేవేందర్, జాడ క్రాంతికుమార్, కార్యవర్గ సభ్యులుగా మర్రి శ్రీకాంత్, ఎండి అక్బర్, చిలుక సంజీవ్, ఇప్ప వెంకటేష్, క్లబ్ ఇంచార్జ్ గా శ్రీ రామోజు సంతోష్ చారీ లను నియమించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆస్తులకు కరువైన రక్షణ..?

### ఆరుబయటే విలువైన సామాగ్రి దొంగతనాలకు ఆస్కారం.. లేకపోతే వర్షార్పణం...





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల ప్రతినిధి:

సింగరేణి ఆస్తులకు రక్షణ కరువైందని, విలువైన సామాగ్రి ఆరుబయటే పడి ఉండడంతో సామాగ్రిని దొంగలు దొంగలించేందుకు ఆస్కారం ఉండగా, మిగిలిన సామాగ్రి ఎండకు ఎండి, వానకు తడుస్తూ పనికిరాకుండా పోతున్నాయి, అయినప్పటికీ సింగరేణి ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. సింగరేణి సంస్థ ఏరియాలోని కాసీపేట 2 గనిలో గతంలో దొంగల వలన సింగరేణి ఆస్తికి నష్టం జరిగింది. అయినా ఇప్పటికీ గని చుట్టూ రక్షణ కొరకు ఎలాంటి ఫెన్సింగ్, ప్రహరీ గోడ నిర్మించలేదు. అదేవిధంగా గని పైన మెకానికల్, ఎలక్ట్రానిక్ వస్తువులను భద్రపరచుకోని సరైన స్టోర్ రూమ్ సౌకర్యం సైతం పూర్తిస్థాయిలో లేకపోవడంతో విలువైన ఎలక్ట్రానిక్, మెకానిక్ వస్తువులు ఆరుబయటే దర్శనమిస్తున్నాయి. అవి ఎండకు ఎండి, వర్షాన్ని తడుస్తూ ఉండటం వలన సింగరేణికి లక్షల్లో ఆర్థికంగా నష్టం వాటిల్లుతుంది. గని అధికారులు ప్రతిరోజూ ఈ విషయాన్ని గమనిస్తున్న, పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా గనిని పర్యవేక్షించేందుకు వస్తున్నా ఏరియా, కార్పొరేట్ స్థాయి అధికారులకు సైతం వాటిపై ఎందుకు దృష్టి సారించడం లేదని కార్మికులకు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గనిని సందర్శించిన కార్పొరేట్ స్థాయి ఉన్నత అధికారులకు ఆరు బయట ఉన్న విలువైన సామాగ్రి కనిపించలేదని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. సామాన్య ఉద్యోగులు తప్పిదాలతో సింగరేణికి నష్టం వాటిల్లితే కార్మికుల వేతనాల నుండి రికవరీ చేసే యజమాన్యం, అధికారుల నిర్లక్ష్యం మూలంగా లక్ష రూపాయల విలువ చేసే సామాగ్రి పనికిరాకుండా పోతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు కార్మిక వర్గం నుండి తలెత్తుతున్నాయి. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చునట్లు కనబడుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని కార్మికులు వాపోతున్నారు. అదేవిధంగా కార్మికులు దుస్తులు మార్చుకునేందుకు రెస్ట్ హాల్ సైతం చాలా ఇరుకుగా ఉండడం, కార్మికుల కోసం నిర్మించిన బైక్ స్టాండ్ సైతం కార్మికులకు అందుబాటులో కాకుండా దూరంగా, చిన్నగా ఉండటం వలన కార్మికులు తమ ద్విచక్ర వాహనాలు పెట్టుకోవడానికి సరిపోవడం లేదనే విమర్శలు కలవు. ఏరియాలోని అన్ని కార్మిక సంఘాలు గనిపై కార్మికులకు ఉపయోగపడేలా, సరిపోయేలా బైక్ స్టాండ్, రెస్ట్ హాల్ కోసం వినతి పత్రాలు ఇచ్చిన ఏరియా ఉన్నత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సింగరేణి ఉన్నత అధికారులు గనిని సందర్శించినప్పుడు గనిలోని రక్షణ విషయాలు కాకుండా కార్మికులను వ్యక్తిగతంగా కలుసుకొని, వారి సమస్యలు తెలుసుకుంటే బాగుంటుందని పలువురు కార్మికులు కోరుకుంటున్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని, సింగరేణి ఆస్తుల సంరక్షణకు యాజమాన్యం ఇప్పటికైనా చర్యలు తీసుకొని, సింగరేణి ఆస్తిని కాపాడవలసిందిగా కార్మికులు కోరుతున్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్‌కు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ ను శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ప్రజా సేవా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడితూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంజీవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో ఘనంగా సన్మానించి , జ్ఞాపికను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, పట్టణ అధ్యక్షుడు నదిపట రాజుకుమార్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, సభ్యులు సునార్కర్ రాంబాబు, జావిద్ ఖాన్, సుందర్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖిలా వనపర్తి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గడ్డం వంశీకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ధర్మారం మండలం ఖిలా వనపర్తి లక్ష్మీనరసింహస్వామిని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, పెద్దపల్లి ఎంపీగా తనను పార్లమెంట్ ప్రజలు తనను గెలిపిస్తున్నారని ధీమా వ్యక్తం చేస్తూ, దానికి చాలా ఆనందంగా ఉందన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమల్లోకి వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పెద్దపల్లి ఎంపీ గా తాను గెలుపొందిన అనంతరం పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్, మందమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు నీలయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల అంజి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిద్ధం జనార్ధన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బీరప్ప కామరాతుల కళ్యాణ వారోత్సవాలు

### ఉత్సవాల్లో అలరిస్తున్న కళాకారుల అద్భుత విన్యాసాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల ప్రతినిధి:





జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాం పల్లి గ్రామంలో బీరప్ప కామరాతుల కళ్యాణ వారోత్సవాల్లో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి వారోత్సవాలు భాగంగా గురువారం రాత్రి దాచిన దేవుళ్లను శుక్రవారం భీర్న పూజారులు వారి కుల సాంప్రదాయ ఆచారం ప్రకారం తీసుకువచ్చేందుకు పలువురు గొల్ల కురుమ మహిళలు, బీర్ల పూజారులకు కాళ్ళకు గజ్జలు కట్టి, ఒళ్లంతా గంధం పూసి, హస్తాలు వేసి ముస్తాబు చేసుకొని, డోలు, తాళాలు వాయించుకుంటూ, ఊరి కుల పెద్దమనిషి ఇంటి నుండి బయలుదేరి, గోదావరి నది తీరం వరకు డోలు, తాళాలతో డిల్లంబలం కొట్టుకుంటూ వెళ్లారు. ముఖ్యంగా బీర్న కళాకారులలో ప్రత్యేక శిక్షణ పొందిన కళాకారులు ఒకరి పైన ఒకరు 3 అంతస్తులుగా నిలుచుని, డోలు కొట్టడం, కటారులను రెండు చేతులతో పట్టుకొని ఏమాత్రం ఒంటికి గాయాలు కాకుండా తిప్పుతూ, చేసిన అద్భుత విన్యాసాలు గ్రామ ప్రజలను భక్తులను చూపులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గోదావరినదిలో గురువారం రాత్రి దాచిన లింగాల(దేవుళ్ల)ను వెలికి తీసి, సాంప్రదాయం ప్రకారం గంగా దేవికి పట్నం వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరి కుల పెద్దతో పాటు కమిటీ సభ్యులు, పలువురు గ్రామస్తులు గోదావరి నదిలో స్నానం చేసి, సీతారాంపల్లి లోని దేవాలయం వరకు తలపై మోసుకుంటూ తీసుకువచ్చి, గుడిలో యధా విధిగా ప్రతిష్టించారు. ప్రతిష్టించిన దేవుళ్లకు ఆదివారం కళ్యాణం జరగనుండగా, ఆ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం కలదు. కళ్యాణ మహోత్సవానికి హాజరై భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణ ంలో ఇప్పటికే చలువ పందిర్లతో పాటు కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని కుల పెద్దతో పాటు కమిటీ సభ్యులు తెలిపారు.

TIMES OF VARTHA (25-05-24)_times of varha main (13-2).qxd 5/25/2024 6:27 AM Page 6



# రెంజల్ మండలంలో తీవ్ర విషాదం..

**బలవన్మరణంతో కూతురు..**

**రోడ్డుప్రమాదంలో తండ్రి మృతి...**

**15నిమిషాల వ్యవధిలోనే ఇద్దరు మృతి..**

**గ్రామంలో విషాదఛాయలు..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





బలవన్మరణానికి పాల్పడి కూతురు..రోడ్డు ప్రమాదంలో తండ్రి.. మృతి చెందిన ఘటన ఆకుటుంబంలో తీవ్ర విషాదంనింపింది. కేవలం 15 నిమిషాల వ్యవధిలో ఇద్దరు మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి..రెంజల్ మండలం వీరన్నగుట్టకు చెందిన మాలోత్ జ్యోతి(35)కి 15ఏళ్ల కిందట అబ్బాపూర్ తండాకు చెందిన ప్రకాశ్ తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలున్నారు.అయితే నాలుగేళ్ల కిందట ప్రకాశ్ రెండో పెళ్లి చేసుకున్నాడు. అప్పటి నుంచి జ్యోతిని ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. భర్త వేధింపులు భరించలేక ఈనెల 21వ తేదీ సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు యత్నించింది. వెంటనే ఆమెను కుటుంబ సభ్యులు నిజామాబాద్ లోని జీజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కూతురు కోసం గురువారం రాత్రి భోజనం తీసుకువచ్చేందుకు తండ్రి లక్ష్మణ్ రాథోడ్(60) ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కల్యాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. అయితే అంతకు కొద్దిసేపు ముందే చికిత్స పొందుతున్న కూతురు పరిస్థితి సైతం విషమించి మృతి చెందింది. కేవలం15 నిమిషాల వ్యవధిలో తండ్రి కూతురు మరణించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.15 నిమిషాల వ్యవధిలోనే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు తండ్రీ కూతురు మృతిచెందడంతో వీరన్నగుట్ట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పలువురిని పరామర్శించిన బిఆర్ఎస్ నేత డాక్టర్ రాజా రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణం, మండలంలో బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ శుక్రవారం పర్యటించి, పలువురిని పరామర్శించారు. పట్టణ మున్సిపాలిటీ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు కొమురమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆమె ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం చెన్నూరు నియోజకవర్గ బిజెపి నాయకులు అందుగల శ్రీనివాస్ మామయ్య కోల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బడికెల సంపత్, నాయకులు బండారి సూరిబాబు, బట్టు రాజ్ కుమార్, సట్టు పోశం, హరీష్ పొన్నం తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన మోడల్ పాఠశాల విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

కేంద్ర ప్రభుత్వం 8వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్(ఎన్ఎంఎంఎస్) ఉపకార వేతనానికి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు 10 మంది ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ జయ కృష్ణారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపకార వేతనానికి ఎంపికైన వారిలో బి శ్రీనిత్ వర్మ, కే దీక్షిత్, కే సిద్ధార్థ, ఈ హర్ష శ్రీ, బి సాత్విక్ వర్మ, ఎన్ హారిక, ఎస్ హర్షవర్ధన్, ఎండి చాహత్, ఎస్కె అభినా ఫిర్దోస్ లు కలరని తెలిపారు. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఉపకార వేతనం అందుతుందన్నారు. ఈ ఫలితాలతో జిల్లాలోనే పట్టణ ఆదర్శ(మోడల్) పాఠశాల వరుసగా రెండవసారి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులను, అదనపు తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## డిజిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసు నుండి తప్పుకున్న పార్వతి రాజిరెడ్డి


టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డిజిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కొరకు నిర్వహిస్తున్న ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్ష పదవి పోటిలో నుండి స్వచ్ఛందంగా వైదొలుగుతున్నట్లు డిజిఎఫ్ నాయకుడు పార్వతి రాజిరెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పత్రికా విలేకరులకు, మీడియా ప్రతినిధులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి, జర్నలిస్టు ఉద్యమాలను బలోపేతం చేయాలని ఏర్పడిన డీజిఎఫ్ రాష్ట్ర నాయకత్వానికి జరుగుతున్న ఎన్నికల్లో తాను పోటీలో ఉండడం లేదని స్పష్టం చేశారు. డిజిఎఫ్ ఏర్పడింది మంచి లక్ష్య సాధన కోసమని, అలాంటి నాయకత్వ విధానాలు చాలాకాలం కొనసాగాలనే సదుద్దేశంతోనే తాను పోటీ నుండి వైదొలుగుతున్నట్లు తెలిపారు. సభ్యులంతా జరగబోయే ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి పూర్తి న్యాయం చేసే అభ్యర్థులనే ఎన్నుకోవాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరంగా డిజిఎఫ్ పోరాడుతుందని, ఓడిన, గెలిచిన సంఘం అభివృద్ధి కోసం సభ్యులందరూ సహృదయంతో సహకరించాల్సిందిగా కోరారు.

## ఎమ్మెల్సీ గా మల్లన్న ను గెలిపించాలి

**కీసర సంతోష్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అధిక మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు శుక్ర వారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని నిరుద్యోగ యువత సమస్య లు పరిష్కరించే ధిక్కార స్వరం మనకు అవసరం ఉందని తేల్చి చెప్పారు. గడిసిన పది సంవత్సరాలుగా యువత నిరుద్యోగులు కొలువులు లేక నిరాశ నిస్పృహలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు తీన్మార్ మల్లన్న గెలుపుతో యువత మంచి భవిష్యత్ ఉండబోతుందని జ్యోస్యం చెప్పారు. ప్రతి ఒక్కరు తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముధిరెడ్డి మధుసూధన్ రెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య బాలకృష్ణ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు చేసిన పనికి తల్లిపై దారుణం

తమ అమ్మాయి వేరే కులం యువకునితో పరారీ అయిందన్న కోపంతో యువకుని తల్లిని అమ్మాయి కుటుంబ సభ్యులు విద్యుత్ స్తంభానికి కట్టివేసి కొట్టిన సంఘటన హవేరీ జిల్లాలో జరిగింది. ఈ సంఘటన వివరాలు శనివారం పోలీస్‌లు తెలియజేశారు. హవేరీ జిల్లా అరె మల్లాపూర్ గ్రామానికి చెందిన హనుమవ్వ మెడ్లేరి కుమారుడు మంజునాథ్ కురుబా కులానికి చెందిన వాడు. మరాఠా వర్గానికి చెందిన అమ్మాయితోప్రేమలో పడ్డాడు. వీరిద్దరిదీ అదే గ్రామం. గత రెండేళ్లుగా సాగుతున్న ఈ ప్రేమవ్యవహారం అమ్మాయి తల్లిదండ్రులకు తెలిసి రెండు కుటుంబాల మధ్య గొడవలకు కొట్లాటలకు దారి తీసింది. దాంతో మంజునాథ్ గ్రామం విడిచి ఏడాది అయింది. తన సోదరి ఇంటివద్ద ఉంటున్నాడు. ఈలోగా అమ్మాయి తల్లిదండ్రులు అమ్మాయికి వేరేవారితోపెళ్లి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సంగతి తెలిసి మంజునాథ్ తన గ్రామానికి వారం రోజుల క్రితం వచ్చాడు. అమ్మాయితో పరారయ్యాడు. దీంతో అమ్మాయి తల్లిదండ్రులు మంజునాథ్ తల్లిని ఇంటి నుంచి బయటకు లాగి విద్యుత్ స్తంభానికి కట్టి కొట్టారు. కొంతమంది మహిళలు , మరో ముగ్గురు పురుషులతో కలిసి మంజునాథ్ తల్లిపై దౌర్జన్యం చేశారు. కొంతమంది గ్రామస్థులు అడ్డుకుని మంజునాథ్ తల్లిని విడిపించారు.

## ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని మిల్లర్లు త్వరగా ధాన్యం దించుకుంటేనే కొనుగోళ్ల ప్రక్రియ పూర్తవుతుందని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అన్నారు. శుక్రవారం బిక్నూర్ లో సిద్ధిరామేశ్వర రైస్ మిల్, సప్తగిరి రైస్ మిల్, పెద్దమల్లారెడ్డి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, దోమకొండ మండలం ముత్యంపేట లో నందిని రైస్ మిల్లులను పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం తో కలిసి సందర్శించారు. చంద్రమోహన్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు లోడింగ్ పాయింట్లను ఎక్కువగా పెట్టుకొని ప్రతి రోజు పది నుండి 15 లారీల ధాన్యం దించుకోవాలని కోరారు. మిల్లులలో లారీలు వేచి ఉండ కుండా త్వరగా ధాన్యం దించుకొని తిరిగి కేంద్రాలకు పంపించాలని కోరారు. ఎంతో పారదర్శకంగా నిర్వహి స్తున్న కొనుగోళ్ల ప్రక్రి య ముగియవచ్చిందని, మరో 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే మిగిలి ఉందన్నారు. నేడు 208 లారీలు సమకూర్చి కొనుగోలు కేంద్రాల ద్వారా 5,012 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు ధాన్యం తరలించా మన్నారు. 284 కేంద్రాలలో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేశామన్నారు. దోమకొండ, బిక్నూర్,బీబీపేట్, సదాశివనగర్, కామారెడ్డి మండలాలలో ధాన్యం ఉందని, కేంద్రాల నిర్వాహకులు హమాలీల సహకారంతో తెల్లవారుజాము నుండే ధాన్యం తూకం వేసి మిల్లులకు తరలించి నాలుగు రోజులల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

## భూసార పరీక్షలు చేయడంతోని మేలైన సాగు

**భూసార పరీక్షలు చేస్తే ఏ రకమైన ఎరువులు ఏ మోతాదులో వాడాలో తెలుస్తుంది..**

**పలు గ్రామాల్లో వెళ్లి భూసార పరీక్షలు చేసిన ఎరిస్ కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్ బాధావత్ భాస్కర్ నాయక్**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

సింగారం, వెంకట్రాం తండా లో భూసార పరీక్షలను ఎరిస్ కంపెనీ వారు భూసార పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులతో ఎరిస్ డెవలప్మెంట్ ఆఫీసర్ బాదావత్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ....భూసారంతోనే మేలైన పంటలు దిగుబడి వస్తుందని భూసార పరీక్షలు ఆధారంగానే రైతులు పంటలకు ఎరువులను వాడాలని అన్నారు. నత్రజని, భాస్వరం, పొటాష్తో పాటు ద్వితీయ పోషకాలను సరైన సమయంలో సరైన మోతాదులో వాడాలని చెప్పారు. ప్రథమ పోషకాల తో పాటు ద్వితీయ సూక్ష్మ పోషకాలను తప్పనిసరి గా వాడాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ అజ్మీర హేమ, రైతులు వీరన్న, జాను, శంకర్, వెంకన్న, యా కన్నా, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ పై దృష్టి సారించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గ్రామాల్లోని డంపింగ్ యార్డుల్లో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ తో ప్లాస్టిక్ బ్యాగుల ఉత్పత్తికి ప్రతీ గ్రామ పంచాయతీల్లో చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు డిపిఓ తరుణ్ చక్రవర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని నర్సరీ, విల్లేజ్ పార్కు, డంపింగ్ యార్డును పరిశీలించారు.ఈమేరకు నర్సరీని పరిశీలించి రాబోయే వర్షాకాలంలో నాటేందుకు మొక్కలను సిద్ధంగా ఉంచాలని జీపీ సెక్రటరీకి సూచించారు.అలాగే విల్లేజ్ పార్కును సైతం పరిశీలించి ఎండలు మండుతున్న దృష్ట్యా మొక్కలకు తగినంత నీటిని అందజేసి ఎండకుండా చూడాలని అన్నారు. అలాగే గ్రామంలో ఏర్పాటు చేసిన మోడ్రన్ డంపింగ్ యార్డును పరిశీలించారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్లాస్టిక్ ద్వారా ప్లాస్టిక్ బ్యాగుల తయారీకిరా మెటీరియల్ ఉత్పత్తి జరుగు తుందన్నారు.ప్రజల్లో ప్లాస్టిక్ వేస్ట్ ను ఎలా తిరిగి వినియోగించుకోవచ్చో,వాటి ఉపయోగాలు సెక్రటరీలు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎల్పిఓ సాయిబాబా, ఎంపిఓ రవి ప్రకాష్, సెక్రటరీ నాగరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించుకుందాం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సంచారజాతుల జాతీయ నాయకులు అడ్వకేట్ గుండ్లపల్లి సత్యనారాయణ గారు పట్టబద్రులను కోరినారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు, అన్యాయాలు ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే గొంతుకగా ప్రజా సమస్యల పైన పోరాడిన వ్యక్తి, ప్రశ్నించే నిజమైన జర్నలిస్ట్ గా ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చినటువంటి తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ గుర్తించి వారికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా దేవరకొండ నియోజక వర్గంలో ఉన్న పట్టభద్రుల ఓటర్లను తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు దేవరకొండ నియోజకవర్గ ప్రతి గ్రామంలో ఉన్న పట్టాభద్రల ఓటర్లను గుర్తించి తీన్మార్ మల్లన్నకు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసే విధంగా సహకరించాలని కోరారు తీన్మార్ మల్లన్న పేద విద్యార్థులను అన్ని విధాలుగా ఆదుకున్న ప్రజా సేవకుడు అని కొనియాడారు.తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా ఎన్నుకున్నట్లయితే పట్టబద్రుల సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందని అన్నారు .

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 25-05-2024


## అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



ప్రభుత్వం అన్ని రకాల వారి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వాలని సొసైటీ చైర్మన్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బిక్కనూరులో మాట్లాడుతూ కేవలం సన్నరకం వరి ధాన్యానికి బోనస్ ఇస్తాం అనడం సరి కాదన్నారు. సన్న దొడ్డు రకం వడ్లకు రూ. 500 బోనస్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు భూమిరెడ్డి, వెంకట్ రెడ్డి, బాలగోనిరాజా గౌడ్ ఉన్నారు.

## మహేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పుట్టినరోజు సందర్బంగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నేరెళ్ల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యములో ముబారకానగర్ లో గల పెద్దమ్మ తల్లి ఆలయములో పూజలు నిర్వహించారు. మహేష్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో ఉండాలని, రాజకీయంగా ఇంకా ముందుకు వెళ్లాలని మరిన్ని పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలనీ నేరెళ్ల లక్ష్మణ్ గౌడ్ కోరారు. అనంతరం పెద్దమ్మ గుడిలో సుమారు వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఎల్లారెడ్డి కమిషనర్‌కి అదనపు బాధ్యతలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ స్థానాన్ని ఎల్లారెడ్డి కమిషనర్ శ్రీహరి రాజు అదనపు బాధ్యతలు చేపట్టారు. బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ హలీం ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ గృహాలకు ఉత్తర్వులు ఇచ్చినందుకుగాను ప్రభుత్వం సస్పెండ్ చేయడం జరిగింది. ఆయన స్థానంలో ఇంచార్జ్ కమిషనర్ గా ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు బాధ్యతలు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రాజెక్టు మేనేజర్ మిశ్రా..


టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ 1962 అంబులెన్స్ ను స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ భాగీష్ మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1962 అంబులెన్స్ ద్వారా మూగజీవాలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అన్నారు. అదేవిధంగా అంబులెన్స్ ల వివిధ రకాల పరికరాల పనితీరును పరిశీలించారు. సరిపడా మందులు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గత మూడు నెలల నుంచి పశువులకు అందించిన సేవలు వివరాలను అడిగారు. ఈ సందర్భంగా ఆయన అంబులెన్స్ సిబ్బంది అందిస్తున్న సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి, ఎగ్జిక్యూటివ్ విజేందర్, డాక్టర్ ధ్యనేశ్వరి, పారావేట్, ప్రశాంత్, కెప్టెన్ దినేశ్ ఉన్నారు.

## అమరవీరుడు పెద్ద శంకరయ్య కుటుంబం కాంగ్రెస్‌లో చేరిక..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

1969లో జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పోలీసుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పెద్ద శంకరయ్య మనుమడు పాలమూరి సాయినిఖిల్ కాంగ్రెస్ పార్టీలో బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎడపల్లి మండలంలోని నెహ్రూనగర్ గ్రామానికి చెందిన సాయి నిఖిల్ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేశాడు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నానని కాంగ్రెస్ పార్టీ కోసం ఒక సైనికుడిగా పని చేస్తానని పాలమూరి సాయి నిఖిల్ తెలిపారు. గత బిఆరెస్ ప్రభుత్వంలో అమరవీరులకు, ఉద్యమకారులకు,వారి కుటుంబాలకు న్యాయం జరగలేదని ఆయన తెలిపారు. యువతకు కాంగ్రెస్ పార్టీలో అవకాశం ఉంటుంది అని చెప్పారు. ఈ కార్యమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, తాహేర్ బిన్ హందన్,మండల నాయకులు కిషన్ గౌడ్, దశరథ్, గణేష్,రమేష్ ,జ్యోతిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక హత్యాయత్నం కేసు మలుపెటు?

- అడ్డు తొలగించేందుకు హత్యకు కుట్రా?
- కుటుంబ సభ్యుల ప్రమేయం పై ఆరా..
- కూపీలాగుతున్న పోలీసులు...
- దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి?



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులోని నిజాంసాగర్ కెనాల్ ప్రధాన కాల్వ కట్టపై నిజామాబాద్ పట్టణానికి చెందిన మైనర్ బాలిక పై జరిగిన హత్యా యత్నం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. గురువారం ఉదయం వెలుగులోకి వచ్చిన ఈఘటనలో 15ఏళ్ళ బాలికపై అమానవీయంగా వ్యవహరించిన తీరు చూస్తుంటే అలాంటి ఘాతుకానికి పాలపడిన వ్యక్తులపై కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.బాలిక పై హత్యాయత్నం సంఘటనపై గ్రామ కార్యదర్శి ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు లోతుగా విచారణ చేపట్టగా ఈ సంఘటనలో కుటుంబ సభ్యుల ప్రమేయం వున్నట్లు పోలీసుల విచారణలో తేలినట్లు వినపడుతోంది. ఇందులో భాగంగా మైనర్ బాలిక కుటుంబ సభ్యురాలితో పాటు మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది. కుటుంబ సభ్యురాలు బాలికను అడ్డు తొలగించు కోవడానికి మరో వ్యక్తితో కలిసి బాలికను హత్య చేయడానికి ప్లాన్ వేశారని, ఇందులో బాగంగా జానకంపేట్ గ్రామ శివారులోని నిజాంసాగర్ కెనాల్ కట్ట ప్రాంతంలోకి తీసుకొచ్చి బాలికపై తీవ్రంగా దాడి చేశారని, మెడకు ఉరివేయగా చనిపోయిందని భావించి అక్కడే వదలి వెళ్ళిపోయినట్లు తెలుస్తుంది. ఇదిలావుండగా కొనా ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న బాలిక ముఖంపై, దేహంపై, చెప్పరాని చోట్ల తీవ్రంగా కొట్టినట్లు డాక్టర్లు ధృవీకరించినట్లు తెలిసింది. మైనర్ బాలిక స్నేహితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు విచారణ జరుపగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. జరిగిన సంఘటనపై బోధన్ ఏసిపి శనివారం పూర్తి వివరాలు వెల్లడించే అవకాశాలు వున్నాయి. ప్రస్తుతం మైనర్ బాలిక కోమాలోంచి బయటకు రాకపోగా పరిస్థితి ఇంకా విషమంగా ఉందని తెలుస్తుంది.

# ఫైనల్లో హైదరాబాద్

### హైదరాబాద్ 175/9, రాజస్థాన్ 139/7





చెన్నై : యువ స్పిన్నర్లు అభిషేక్ శర్మ (2/24), షాబాజ్ అహ్మద్ (3/23) మాయ చేశారు. స్పిన్ స్వర్గధామం చెపాక్‌లో వికెట్ల జాతర చేశారు. పార్ట్‌టైమ్ స్పిన్నర్ల ప్రతాపంతో రాజస్థాన్ రాయల్స్ చతికిల పడింది. 176 పరుగుల ఊరించే ఛేదనలో 20 ఓవర్లలో 7 వికెట్లకు 139 పరుగులే చేసింది. 36 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించింది. ఐపీఎల్ 17వ సీజన్ ఫైనల్లోకి ప్రవేశించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (42, 21 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలు), ధ్రువ్ జురెల్ (56 నాటౌట్, 35 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సలు) రాణించినా.. రాజస్థాన్ రాయల్స్‌ను ఫైనల్స్‌కు చేర్చలేకపోయారు. అంతకుముందు, హెన్రిచ్ క్లాసెన్ (50, 34 బంతుల్లో 4 సిక్సలు) అర్ధ సెంచరీతో హైదరాబాద్‌ను ఆదుకున్నాడు. ట్రావిశ్ హెడ్ (34, 28 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), రాహుల్ త్రిపాఠి (37, 15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలు) విలువైన ఇన్నింగ్స్‌లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 175 పరుగులు చేసింది. రాజస్థాన్ రాయల్స్ పేస్ త్రయం ట్రెంట్ బౌల్ట్ (3/45), అవేశ్ ఖాన్ (3/27), సందీప్ శర్మ (2/25) రాణించారు.

#### స్పిన్ మాయకు రాయల్స్ విలవిల :

176 పరుగుల ఛేదనలో రాజస్థాన్ రాయల్స్ స్పిన్ మాయకు విలవిల్లాడింది. టామ్ (10) వికెట్‌తో కమిన్స్ తొలి వికెట్ తీయగా.. ఆ తర్వాత స్పిన్నర్లు చూసుకున్నారు. పార్ట్‌టైమ్ యువ స్పిన్నర్లు అభిషేక్ శర్మ, షాబాజ్ అహ్మద్‌లకు బంతి అందించిన కమిన్స్ గొప్ప ఫలితం రాబట్టాడు. సంజు శాంసన్ (10), హెట్‌మయర్ (4)ను అభిషేక్ అవుట్ చేయగా.. రియాన్ పరాగ్ (6), యశస్వి జైస్వాల్ (42), అశ్విన్ (0) వికెట్లను షాబాజ్ పడగొట్టాడు. అభిషేక్, షాబాజ్‌లు ఎనిమిది ఓవర్లలో 47 పరుగులే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టారు. ఆ ఇద్దరి మ్యాజిక్‌తో క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (42) ఆరంభంలో, చివర్లో ధ్రువ్ జురెల్ (56 నాటౌట్) రాయల్స్‌కు పరుగులు సాధించారు. కానీ అప్పటికే సన్‌రైజర్స్ మ్యాచ్‌ను ఖాతాలో వేసుకుంది. 20 ఓవర్లలో 7 వికెట్లకు రాయల్స్ 139 పరుగులే చేసింది.

#### బౌల్ట్ దెబ్బకొట్టినా.. :

మంచు ప్రభావం ఎక్కువగా ఉండే చెపాక్‌లో టాస్ నెగ్గిన రాజస్థాన్ రాయల్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. లెఫ్టార్మ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ రాయల్స్‌కు రాయల్ ఆరంభం అందించాడు. తొలి ఓవర్లోనే ఓ సిక్సర్, ఫోర్‌తో దండయాత్ర మొదలుపెట్టిన అభిషేక్ శర్మ (12) ఆ ఓవర్లోనే వికెట్ కోల్పోయాడు. లెంగ్త్ బాల్‌ను పుల్ షాట్‌కు ఆడేందుకు వెళ్లిన అభిషేక్ శర్మ.. కవర్స్‌లో క్యాచౌట్‌గా నిష్క్రమించాడు. రాహుల్ త్రిపాఠి (37), ట్రావిశ్ హెడ్ (34) పవర్‌ప్లేలో దూకుడు తగ్గకుండా ఆడారు. హెడ్ కాస్త నెమ్మదించినా..రాహుల్ త్రిపాఠి రెచ్చిపోయాడు. ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. హెడ్, త్రిపాఠి జోడీ ప్రమాదకరంగా మారుతున్న తరుణంలో పవర్‌ప్లేలోనే బౌల్ట్‌కు ఏకంగా మూడో ఓవర్ అందించిన సంజు శాంసన్.. సన్‌రైజర్స్‌ను గట్టి దెబ్బ కొట్టాడు. స్లో బౌన్సర్‌తో రాహుల్ త్రిపాఠిని సాగనంపిన బౌల్ట్.. ఎడెన్ మార్‌క్రామ్ (1) కథ సైతం ముగించాడు. దీంతో ఐదు ఓవర్లలో 57 పరుగులకు సన్‌రైజర్స్ మూడు వికెట్లు చేజార్చుకుంది. పవర్‌ప్లేలో ఆరు ఓవర్లలో 68 పరుగులు చేసిన సన్‌రైజర్స్.. భారీ స్కోరుపై ఆశలు వదులుకుంది!.

#### ఆదుకున్న క్లాసెన్ :

సన్‌రైజర్స్ బ్యాటర్లు మరోసారి నిరాశపరిచిన తరుణంలో హెన్రిచ్ క్లాసెన్ సమయోచిత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. ట్రావిశ్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్‌లు నాల్గో వికెట్‌కు 42 పరుగులు జోడించారు. పది ఓవర్ల వరకు ఈ జోడీ క్రీజులో ఉండటంతో సన్‌రైజర్స్ శిబిరంలో భారీ స్కోరుపై ఆశలు చిగురించాయి. కానీ సందీప్ శర్మ స్లో బౌన్సర్‌తో హెడ్ కథ ముగించాడు. ఆ తర్వాత వచ్చిన నితీశ్ కుమార్ రెడ్డి (5), అబ్దుల్ సమద్ (0) దారుణంగా విఫలమయ్యారు. సహజంగానే దూకుడుగా ఆడే హెన్రిచ్ క్లాసెన్ బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేశాడు. నాలుగు సిక్సర్లతో 33 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. ఇంపాక్ట్ ప్లేయర్ షాబాజ్ అహ్మద్ చక్కటి సహకారం అందించాడు. స్ట్రయిక్‌రొటేట్ చేస్తూ విలువైన పరుగులు జోడించాడు. అర్ధ సెంచరీ అనంతరం 19వ ఓవర్ తొలి బంతికి క్లాసెన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. సందీప్ వర్మ కండ్లుచెదిరే యార్కర్‌తో ప్రమాదకర హిట్టర్‌ను డగౌట్‌కు పంపించాడు. పాట్ కమిన్స్ (5 నాటౌట్), షాబాజ్ అహ్మద్ (18), జైదేవ్ ఉనద్కత్ (5) మెరుపులతో 20 ఓవర్లలో సన్‌రైజర్స్ 175 పరుగులు చేసింది.

## బొల్లికుంటలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇంటింటీ ప్రచారం



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వరంగల్ జిల్లా 17వ డివిజన్ పరిధిలోని బొల్లికుంటలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు పసునూరి ప్రవీణ్(టోనీ) ఆద్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటు వేయాలని పార్టీ శ్రేణులతో కలిసి పట్టబద్రులను కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ మాట్లాడుతూ... బొల్లికుంట ఎస్సి కాలనిలో 55 మంది పట్టభద్రులు ఉన్నారు. వారిని కలిసి విద్యావంతుడైనా ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరడం జరిగిందన్నారు. అందుబాటులో లేని వారికి, ఉద్యోగస్తులకు, దూరప్రాంతాలో ఉన్న వారికి ఫోన్ కాల్స్ చేసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసునూరి నవీన్, పసునూరి రాజు, ఇల్లందుల బిక్షపతి, సదువాల క్రాంతి, పసునూరి కళ్యాణ్, గజ్వేల్లి శివ, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఆరోదశ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)..

శాతం ఓటింగ్ రికార్డు అయింది. అయితే ఈసారి తీవ్రస్థాయి ఎండలు , వడగాడ్పులు, శనివారం ఆదివారం సెలవులు వంటి కారణాలతో పోలింగ్ శాతం ఏ విధంగా ఉంటుందనేదానిపై కలవరం నెలకొంది. పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు జరిగాయి. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అదనపు భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈసారి మొత్తం మీద 889 మంది అభ్యర్థులు తమ బలపరీక్షకు దిగారు. శనివారం నాటి పోలింగ్‌తో ఇప్పటి ఎన్నికలలో 28 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది.

## ఉత్సవాలకు ఓకే

(మొదటి పేజీ తరువాయి)..

ఒక వెర్షన్.. 14 చరణాలు, 6 నిమిషాల నిడివితో పూర్తి వెర్షన్ సిద్ధమయ్యాయి. రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవ వేదికపై నుంచి ఈ రెండు వెర్షన్లనూ సీఎం రేవంత్ తెలంగాణ ప్రజలకు అంకితం చేయనున్నారు.

## కాంగ్రెస్ ముద్ర!

కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినా.. తొలి, మలి ఎన్నికల్లో ఆ క్రెడిట్‌ను కేసీఆర్ కొట్టేశారన్న అసంతృప్తి కాంగ్రెస్ నాయకత్వంలో ఉంది. అయితే రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంలో తాము అధికారంలో ఉండడంతో.. దీన్ని సదవకాశంగా తీసుకుని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, తమదైన ముద్ర వేయాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.